DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, సెప్టెంబర్ 24, 2025

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు అవసరం

- డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

5 లో





## మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఆది కర్మయోగి అభియాన్ ను సద్వినియోగం చేసుకోవాలి
- 2030 నాటికి అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి
- పక్కా ప్రణాళికతో పథకం అమలు: ఐటీడీఏ పీ ఓ బి.రాహుల్

4 లో

- అనుమతులు నిల్.. నిర్మాణాలు ఫుల్
- చందానగర్ మున్సిపల్ శాఖలో అవినీతి తిమింగాళాలు
- అధికారులను మనీతో మేనేజ్ చేస్తున్న బడాబాబులు
- లక్షల్లో వసూళ్లు.. లెక్కలేనన్ని అంతస్థులు
- ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం
- మామూలు★గానే తీసుకుంటున్న అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.







# అయ్యప్పా.. మన్నించు..!

చందానగర్ మున్సిపాలిటీలో అవినీతి అధికారులు రాజ్యమేలుతున్నారు.. అమ్యామ్యాలకు అలవాటు పడి కళ్లముందే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చోద్యం చూస్తున్నారు.. అయ్యాప్పా.. మన్నించు అనే రీతిలో మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతోంది. కొందరు అవినీతి అధికారులకు బయటకి వచ్చి విధులు నిర్వహిస్తే వచ్చే జీతం కంటే.. రూమ్ లో కుర్చీలో కూర్చుంటేనే వచ్చే ముడుపులు భారీ స్థాయిలో ఉంటున్నాయి.. అందుకేనేమో అక్రమంగా అనధికార నిర్మాణాలు అయ్యప్ప సొసైటీ లో పుట్ట గొడుగుల్లా పుట్టుక వస్తున్నాయి.. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా అయ్యప్ప సొసైటీలో ప్రధాన రహదారిపై షాపింగ్ మాల్ నిర్మాణాలు సైతం యథేచ్ఛగా సాగుతున్నాయి.. అసల ఈ ప్రాంతంలో నిర్మాణాలే జరుపకూడదనే నిబంధనలు ఉంది.. ఆ నిబంధనలు తుంగలో అక్రమ దందాకు తెరలేపిన నిర్మాణ దారులకి అవినీతి మున్సిపల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారు.. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగానే గండిపడుతుంది.. అధికారులు, అక్రమార్కులు కుమ్మకయ్యారనడానికి అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అనధికార అక్రమ నిర్మాణాలే అద్దం పడుతున్నాయి.

డిడి9 వార్త, హైదరాబాద్

2 లో

అయ్యప్ప సొసైటీలో అక్రమాల జాతర

అక్రమాల అడ్డాగా మారిన చందానగర్ గడ్డ..





- చిడెంకు అరుదైన అవకాశం
- హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి ఘనస్వాగతం
- రహదారి సమస్య పరిష్కారం కోరుతూ పిఏసి ఎస్ చైర్మన్ వినతి

## సీఎం విత్ సీఎం

డిడి 9 వార్త వెంకటాపురం : సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటాపురం పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహరావుకు అరుదైన అవకాశం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ములుగు జిల్లా మేడారంలో పర్యటించిన సందర్భంగా చిడెం మోహన్ రావు (సి యం. వెంకటాపురం )మంత్రి సీతక్క తో కలిసి హెలిప్యాడ్ వద్ద ఆయన ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కి వెంకటాపురం మండలంలో ప్రధానంగా నెలకొన్న రహదారుల సమస్యను పరిష్కరించాల్సిందిగా వినతి పత్రం అందజేశారు చర్ల నుండి జగన్నాథపురం వరకు 50 కిలోమీటర్ల మేర అధ్వానంగా తయారైన రహదాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మోహన్ రావు సీఎం కోరారు కాగా తమ నాయకుడు హెలి ఫ్యాడ్ వద్ద ముఖ్యమంత్రి కి స్వాగతం పలకడం పట్ల మండల నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

